క్లుప్తంగా

ఘనంగా ఎరకాలమ్మ పండగ



అచ్చియ్యపాలెంలో ఎరకాలమ్మను దర్శించుకుంటున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి : ఎ. కొత్తపల్లి పంచాయితీ శివారు అచ్చియ్యపాలెంలో మంగళవారం ఎరకాలమ్మ అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అమ్మవారిని దర్శించుకొని పూజలు జరిపారు. స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, ఉప సర్పంచ్ సరువునాయుడు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు అమ్మవారిని దర్శించున్నారు.

బస్సు సౌకర్యం కోసం వినతి



డిపో మేనేజర్ ధీరజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నర్సీపట్నం : పట్టణంలోని శివపురం నుంచి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల వరకు బడి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం డిపో మేనేజర్ ధీరజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గౌతమ్ మాట్లాడుతూ దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారన్నారు. బస్సు సౌకర్యం లేక జూనియర్, డిగ్రీ కాలేజీల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని బస్సు సౌకర్యం కల్పించాలని మేనేజర్‌ను కోరామన్నారు. డీఎంను కలిసిన వారిలో డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ ఉన్నారు.

అన్నదాత సుఖీభవ నమోదుకు రేపటి వరకు గడువు

దేవరాపల్లి : అన్నదాత సుఖీభవ–పిఎం కిసాన్ పథకం వెరిఫికేషన్‌లో పేర్లు రాని వారికి రైతు సేవా కేంద్రంలో కొత్తగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 10 వరకు అవకాశం కల్పించినట్లు చోడవరం ఏడీఏ వి.రవీంద్రనాథ్ తెలిపారు. ఈ మేరకు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సమ్మెద, నాగయ్యపేట గ్రామాలలో రైతులతో అవగాహన సదస్సులను మంగళవారం నిర్వహించారు. అన్నదాత సుఖీవకు ఈ నెల 10లోగా మిగిలిన వారంతా నమోదు చేసుకోవాలన్నారు. కౌలు సాగు చేస్తున్న రైతులంతా కౌలు కార్డులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన



కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఎల్ఐసీ ఉద్యోగులు

నర్సీపట్నం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం ఎల్ఐసీ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. నర్సీపట్నం బ్రాంచి ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.కె.బి.పడాల్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా నిరసన తెలియజేశామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించుకుని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. నిరసనలో జాయింట్ సెక్రటరీ చక్రధరుడు, ఏజెంట్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జంపెన పాలసంఘ అధ్యక్షుడిగా వెంకునాయుడు



జంపెనలో పాల సంఘం అధ్యక్షుడు వెంకునాయుడు, డైరెక్టర్లను అభినందిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల : జంపెన విశాఖ డెయిరీ పాల సంఘం అధ్యక్షుడుగా పశ్చికూర వెంకునాయుడును సర్పంచ్ నేమాల గురువునాయుడు ఆధ్వర్యంలో పాల సంఘ సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పశ్చికూర స్వామినాయుడు, మదుమంతి కొండబాబు, పెచ్చేటి కొండలరావు, పశ్చికూర ఘాటీలు, వానపల్లి దేముళ్లు, ఈపు శ్రీను, కోనకొండలరావు, మరిచా లక్ష్మి, కేశంశెట్టి నరసింహరావును ఎన్నుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఎన్నికైన వారిని దుశ్శాలువా కప్పి అభినందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పశ్చికూర మాణిక్యం, స్వామినాయుడు, అచ్చింనాయుడు, పాల సంఘ కార్యదర్శి శ్రీనువాసరావు పాల్గొన్నారు.



నర్సీపట్నం : ఏరియా ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, పార్టీ అధ్యక్షుడు ఏకా శివ



నాతవరం : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, పార్టీ నాయకులు



నాతవరం : పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ



మాకవరపాలెం : కొండలఅగ్రహారంలో..



మాకవరపాలెం : కొండలఅగ్రహారంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న నేతలు

రాజన్న ఆశయాలకు పునరంకితం

- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి
- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు



దేవరాపల్లి : వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లలితానాయుడు, డా. నాయుడు తదితరులు



నర్సీపట్నం : మహానేత జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేష్



చోడవరం: గాంధీగ్రామంలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అమర్‌నాథ్

నర్సీపట్నం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ స్టేడియంలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గణేష్ పూల మాల వేసి నివాళులర్పించారు. మహానేత జన్మదిన కేక్‌ను గణేష్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేదలకు ఇళ్లు, ఆరోగ్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు అమలు చేసి, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్ పాలనలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందజేసారన్నారు. రాబోయే రోజుల్లో జగనన్నను మళ్లీ సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తమరాన అప్పలనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, రూరల్ పార్టీ అధ్యక్షుడు శానపతి వెంకటరత్నం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కణితి అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ తాతబాబు, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, కర్రి చైతన్య, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, కోఆప్షన్ సభ్యులు ఎండీ బాషా, షేక్ రోజా, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, కనకదుర్గ టెంపుల మాజీ చైర్మన్ వికాస్ సతీష్, పార్టీ సీనియర్ నాయకులు కర్రి గోపాల్, నియోజకవర్గ విద్యార్థి, యూత్ భాగాల అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు, తమరాన శ్రీను, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు గొంప కన్నయ్య నాయుడు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, పట్టణ యూత్ అధ్యక్షులు అల్లంపల్లి ఈశ్వరరావు, బేతిరెడ్డి విజయ్, పార్టీ నాయకులు పెట్ల అప్పలనాయుడు,సుర్ల నాయుడు, ఏకా రాజుబాబు, మాకిరెడ్డి సన్నిబాబు, లాలం అప్పారావు, గంటా లలిత, వరలక్ష్మి, శేషు, మళ్ల గణేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. పాతసంత బయలులోని వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్న, పట్టణ అధ్యక్షుడు నంగిన వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాతవరం : దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, సరుగుడు పంచాయతీలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, గన్నవరం మెట్ట వద్ద వైస్ ఎంపీపీ పైల సునీల్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గొర్లె వరహాలబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు అప్పలనర్స, రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు పోతురాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సాంబమూర్తి, సర్పంచుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు మిరపల వెంకటరమణ, సర్పంచులు గొలగాని రాణి, పైల శిరీష, వి.సూర్యనారాయణమూర్తి, కాళ్ల సత్యనారాయణ ఇట్టంశెట్టి శ్రీను, ఎంపీటీసీ సభ్యులు పుష్ప, జోగిరాజు, అచ్చియ్యనాయుడు, పార్టీ మహిళా శాఖ అధ్యక్షురాలు పోలుపర్తి రాధ, రంభా రాంబాబు, బండి గంగరాజు, అంకంరెడ్డి రాంబాబు, సుర్ల యోగి పాల్గొన్నారు.

మాకవరపాలెం: దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని మండలంలో వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండలఅగ్రహారం, రామన్నపాలెం, తామరం, లచ్చన్నపాలెం, తదితర గ్రామాల్లో రాజశేఖరరెడ్డి విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, కొండలఅగ్రహారంలోని ఇమ్మానుయేలు ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు రమణ, మాజీ అధ్యక్షుడు వాసు, నేతలు భద్రాచలం, తూర్పుకాపు సంఘ అధ్యక్షుడు హరిబాబు, వైస్ ఎంపీపీలు రుత్తల లక్ష్మి, రాజారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


గొలుగొండ : వైఎస్సార్ జయంతి సందర్భంగా చీడిగుమ్మల, జోగుంపేట, ఏఎల్‌పురం ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. జోగుంపేటలో జెడ్పీటీసీ గిరిబాబు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఫణిశాంతారాం, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. గొలుగొండలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ కసిపల్లి బుజ్జి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. గొలుగొండ పీహెచ్‌సీలో ఎంపీపీ మణికుమారి, జెడ్పీటీసీ గిరిబాబు, నాయకులు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

మాడుగుల: దివంగత నేత, రైతు పక్షపాతి, ఆరోగ్యశ్రీ ప్రదాత, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు పార్టీ నేతలతో పాటు అభిమానులంతా పని చేద్దామని, ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, వైఎస్సార్‌సీపీ

డు ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వేడుకల్లో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము, సర్పంచ్ రమణబాబు, పాల సొసైటీ అధ్యక్షుడు యల్లపు వెంకట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గోవిందరాజులు, నాయకులు మళ్ల కన్నబాబు, ఎం.వి.సత్యనారాయణ, జగ్గప్పారావు, మాలినాయుడు, పీలా శ్రీను, ఆదారి గణేశ్, ఆదారి శంకర్, కాసుల జగ్గారావు, కర్రి భాస్కరరావు, యల్లపు రాము, కొిపల్లి అప్పారావు, కాళ్ల అప్పారావు, పార్టీ

చిరస్మరణీయుడు మహానేత వైఎస్సార్

ఘనంగా నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



దేవరాపల్లి : ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం

దేవరాపల్లి : ప్రజా సేవే శ్వాసగా, సంక్షేమ ధ్యాసగా పని చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. తెనుగుపూడిలో మండల స్థాయిలో ఘనంగా నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ జయంతి కేక్‌ను కట్ చేసి పంచారు. తెనుగుపూడి ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు సమకూర్చిన చీరలను మాజీ డిప్యూటీ సీఎం బూడి చేతుల మీదుగా పేద మహిళలకు పంపిణీ చేశారు. దేవరాపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీలు గంగాభవానీ, సింహాచలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బాబూరావు, ఉపాధ్యక్షులు దేముడునాయుడు, చల్లా నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లలితానాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వాణి, ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు రమణ, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాము, జిల్లా కార్యదర్శి దాసరి సంతోష్‌కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బీసీ విభాగం అధ్యక్షుడు కిల్లాన శ్రీనివాసరావు, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు సింహాచలంనాయుడు, దాడి జగన్, సర్పంచ్‌లు చింతల సత్య వెంకటరమణ, రాము, రామకృష్ణ, ఎంపీటీసీలు పోతల వెంకటరావు, ఈశ్వరమ్మ, ప్రసాదరావు పాల్గొన్నారు.

మండల పార్టీ అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ అన్నారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్‌తో పాటు గవర వీధిలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు జరిపారు. పాతబస్టాండ్‌తో పాటు గవర వీధిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి పంచారు. ఆర్‌సీఎం వృద్ధాశ్రమంతో పాటు సెయింటెన్స్ ఆస్పత్రి, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు అందజేశారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు విజయలక్ష్మి, కొత్తపల్లి శ్రీనివాస్, సర్పంచ్ కళావతి, పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు దేవరాపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, మహేశ్వరి, అప్పారావు, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీసా, వైఎస్సార్‌సీపీ నాయకులు అప్పల నాయుడు, జగ్గారావు, యన్నంశెట్టి వెంకట రమణ, సయ్యపురెడ్డి సత్తిబాబు, కళ్యాణరాజు, బొద్దపు ఆదినారాయణ, కాతా వెంకటరమణ, అశోక్, సాలం రమేష్, కాళ్ల రాము, చెల్లంనాయుడు, కర్రి గణేష్, హేమంత్ కుమార్, రాఖీ శ్రీను, వార్డు మెంబరు జ్యోతి, గురువు నాయుడు, బసవా రామపరమేష్, వేగేశ్న ప్రభాకరరాజు, రామునాయుడు పాల్గొన్నారు. సత్యవరంలో ఎంపీపీ వెంకటరాజారామ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు అప్పలనాయుడు, గోపాలకృష్ణ, శనివాడ వెంకటరమణ, కాళ్ల రాజు, యలమంచిల రమణ, వరహాలనాయుడు, ఈశ్వరరావు, గెంజి మాలతి, కొండతల్లి పాల్గొన్నారు.

మాడుగుల రూరల్ : మహానేత వైఎస్సార్ 76వ జయంతి సందర్భంగా మండలంలో రాజన్న విగ్రహాల వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కె.జె.పురంలో రాజన్న విగ్రహం వద్ద మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో

నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. వీరవల్లి అగ్రహారంలో గల రాజన్న విగ్రహం వద్ద మండల వైస్ ఎంపీపీ కె.శ్రీను, సర్పంచ్ వెలగాడ ఈశ్వరమ్మ, ఈశ్వరావు, ఉప సర్పంచ్ హరికృష్ణ, రాజుతాత, జోగారావు, కోన శ్రీను, నాగ కేక్ కట్ చేశారు.

దేవరాపల్లి : మండలంలో కొత్తపెంట సర్పంచ్ రొంగలి వెంకటరావు ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. నాగయ్యపేటలో వంటాకు శ్రీను, జామి గోవింద, తమటపు శంభునాయుడు వైఎస్సార్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించి, వృద్ధులకు రొట్టెలు పంపిణీ చేశారు. దేవరాపల్లిలో వరదపురెడ్డి లలితానాయుడు నివాసంలో డా.వి.సింహాచలంనాయుడు, కె.వి.రమణ, గొర్రుపోటు రమాదేవి, వేచలపు వాణి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎ.కొత్తపల్లిలో సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపారు.

రావికమతం : మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం మండలంలో వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ చేసిన పరిపాలన, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను స్మరించుకున్నారు. రావికమతంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మినాయుడు, ఎంపీపీ పైలా రాజు, కంచిపాటి జగ్గారావు, కొత్తకోటలో సర్పంచ్ లోవరాజు, వైస్ సర్పంచ్ పందల దేవా, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గుమ్ముడి సత్యదేవ, పార్టీ నాయుకులు తలారి ఆదిమూర్తి, శీలం శంకర్, బేతా పాండు, ఎంపీటీసీలు, దొండపూడిలో తాతబాబు, రాజారావు, టి.అర్జాపురంలో వైస్ ఎంపీపీ భవానీ ప్రసాద్, రాజాన రామునాయుడు, కన్నంపేటలో వైస్ ఎంపీపీ దంట్ల వెంకటరమణ, పార్టీ శ్రేణులు

సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

చీడికాడ: మండలంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నాయకులు వైఎస్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి నివాళుర్పించారు. బైలపూడి, జైతవరం, చీడికాడ, అప్పలరాజు పురం, చుక్కపల్లి, ఖండివరం, కోనాం, అర్జునగిరి, దిబ్బపాలెం, జేబీపురం, తురువోలు గ్రామాల్లో కేక్ కట్ చేశారు. చీడికాడలో ఎంపీపీ కురచా జయమ్మ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యువజన విభాగం అధ్యక్షుడు స్వామినాయుడు, తురువోలులో జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, పి.టి.బాబు, వరాహపురంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు, ఖండివరంలో సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, దిబ్బపాలెంలో నందారపు రమణబాబు, దారపు సత్యనారాయణలు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. పరువాడ మహేస్, ఈర్లె చైతన్య, వంటాకు నరసింహమూర్తి, షేకు సూర్యనారాయణ, సుంకర కొండబాబు, పరువాడ నాయుడు, పాటూరి రమణ, చొక్కాకుల వెంకునాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట : మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా స్థానిక మండల కార్యాలయం వద్ద గల మహానేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, బీసీ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ టి.వి.రమణ, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు దోసపత్ని రాజు, అడ్డసరం ఎంపీటీసీ వడ్డాది సతీష్, పార్టీ సీనియర్ నాయకుడు పోతల లక్ష్మీ శ్రీనివాస్, పార్టీ నాయకులు తాతబాబు, నానిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ కొత్తూరులో సర్పంచ్ పోతల రాజశేఖర్, శానాపతి సత్యనారాయణ, కొండపాలెంలో మాజీ సర్పంచ్‌లు బంటు సూర్య సన్యాసిదేముళ్లు, పిల్లా లక్ష్మి, జానకీరాంపురంలో లుగుడు కృష్ణంనాయుడు, కుసుర్లపూడిలో సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు, జేపీఅగ్రహారంలో చిటికెల వెంకట సత్తిబాబు వైఎస్సార్ జయంతి వేడుకలు జరిపి నివాళులర్పించారు.

కె.కోటపాడు : మండలంలోని ఎ.కోడూరు గ్రామంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈర్లె అనురాధ, ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డి జగన్మోహన్ పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ లెక్కల గౌతమి శంకరరావు, గ్రామ పార్టీ కన్వీనర్ బొడ్డు ప్రకాసి, బొడ్డు శ్రీను, పార్టీ జిల్లా కార్యదర్శి పల్లా రాజేశ్వరరావు, బండారు ముత్యాలనాయుడు, మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు, కృష్ణారావు, ఎంపీటీసీలు అచ్చిబాబు, వర్రి రామునాయుడు, శ్రీకాంత్ శ్రీను, రాజునాయుడు, పైడినాయుడు, ఈశ్వరరావు, ఆదిరెడ్డి రామునాయుడు, ద్వారపూడి శ్రీను, గంతకర్ల సతీష్, గండి ఈశ్వరరావు పాల్గొన్నారు. వారాడలో సర్పంచ్ గొర్రుపోటు సౌజన్య, సింగన్నదొరపాలెంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రొంగలి వెంకటరమణ, ఎంపీటీసీ లక్ష్మి, రొంగలినాయుడుపాలెంలో సర్పంచ్ పైల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, చౌడువాడలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల శివాజీరాజు, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు ఆకుల సాయిప్రసాద్, వారాధి అప్పారావు, గుల్లేపల్లిలో సర్పంచ్ బండారు దేముళ్లు, వి.సంతపాలెంలో ఉప సర్పంచ్ వెంకటరమణ, మాజీ సర్పంచ్ సింహాద్రప్పడు(చలం) వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్‌లను కట్ చేశారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్ : అమర్‌నాథ్

చోడవరం: దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల కోసమే పుట్టిన మహానేత అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ కొనియాడారు. చోడవరం పట్టణం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కొత్తూరు జంక్షన్, గాంధీ గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. గాంధీ గ్రామంలో సర్పంచ్ గాడి అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు, జిల్లా యూత్, రైతు విభాగాల అధ్యక్షులు పుల్లేటి వెంకటేష్, బొడ్డేడ సూర్యనారాయణ, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, చోడవరం పట్టణశాఖ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, చోడవరం వైస్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్ష, కార్యదర్శులు నాగులాపల్లి రాంబాబు, బొగ్గు శ్యామల, పట్టణ ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనువాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, టెలికాం ఎడ్వయిజరీ మెంబరు వేచలపు ప్రకాష్ పాల్గొన్నారు. గోవాడలో వైఎస్సార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంబేరుపురంలో వైఎస్ విగ్రహం వద్ద నివాళర్పించారు. ఎంపీటీసీల మాజీ ఫ్లోర్‌లీడర్ సూరిశెట్టి నాగ దుర్గ గోవింద, వైస్ ఎంపీపీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కోటిదేముళ్లు పాల్గొన్నారు. రామజోగిపాలెంలో సర్పంచ్ పోతల జానకీప్రసాద్, వెంకన్నపాలెంలో జిల్లా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు అధ్యక్షుడు సోమునాయుడు, నంబారు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పిల్లల గోవింద, వార్డుమెంబర్లు అప్పలనాయుడు పాల్గొన్నారు. శీమునాపల్లిలో సర్పంచ్ భోగేష్, నర్సాపురంలో పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, మాజీ సర్పంచ్ హనుమంతు పాల్గొని వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. సింహాద్రిపురంలో సర్పంచ్ దంతులూరి శ్రీనివాసరాజు, ఖండిపల్లిలో కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు సత్యారావు, సర్పంచ్ రాజశేఖర్, దామునాపల్లిలో సర్పంచ్ నాగేష్, మైచర్లపాలెంలో సర్పంచ్ మాణిక్యం ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. లక్ష్మీపురం సర్పంచ్ గణపతినాయుడు, బెన్నవోలులో సర్పంచ్ మూడెడ్ల శంకరరావు, గౌరీపట్నంలో సర్పంచ్ చంద్రరావు, పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంధవరంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు, గవరవరంలో సర్పంచ్ అర్జున, పతివాడ అప్పారావు, దుడ్డుపాలెంలో మాలిబాబు, ముద్దుర్తిలో ఎంపీటీసీల ఫ్లోర్ లీడర్ పల్లా రమణ, జంగం కార్పొరేషన్ డైరెక్టర్ లింగబాబు, పార్టీ నాయకులు శ్రీను మాస్టారు, అడ్డూరులో మాజీ సర్పంచ్ నారాయణమూర్తి పాల్గొన్నారు.



గొలుగొండ : పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ



గొలుగొండ : జోగుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు



మాడుగుల: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజారామ్, రామధర్మజ తదితరులు



మాడుగుల : సెయింటాన్స్ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ



కె.జె.పురంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



ఎ.కోడూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలను వేస్తున్న అనురాధ, జగన్‌మోహన్, తదితరులు



చౌడువాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలను వేసిన వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శివాజీరాజు




చీడికాడలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నేతలు



రావికమతంలో వైఎస్సార్ జయంతిలో పాల్గొన్న మహాలక్ష్మినాయుడు తదితరులు

జగనన్న 2.0తో కార్యకర్తలకు న్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్

బుచ్చెయ్యపేట : పార్టీ ఏదైనా కార్యకర్తే వెన్నుముక అని అలాంటి కార్యకర్తకి ఎక్కడైనా అన్యాయం జరిగితే అండగా నిలబడతామని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చోడవరం నియోజకవర్గ సమన్వయ కర్త గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. మంగళవారం చిన అప్పనపాలెం గ్రామంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనర్ధనరావు మామిడి తోటలో బుచ్చెయ్యపేట మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పార్టీలకు అతీతంగా సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హతవున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందించినా 2024లో జరిగిన ఎన్నికల్లో కార్యకర్త పార్టీకి అండగా లేకపోవడం వల్ల ఓటమి పాలయ్యామన్నారు. జగనన్న 2.0తో ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చేస్తామని 2029లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే కార్యకర్త ద్వారా పథకాలు అందేలా చేస్తామని జగనన్న మాటగా మీ అందరికీ చెబుతున్నానని అమర్‌నాథ్ తెలిపారు. ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలు పూర్తి చేయాలన్నారు. తన తండ్రి దివంగత గుడివాడ గురునాథరావును ఆదరించినట్లే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే వ్యవసాయ అభివృద్ధి కేంద్రంగా ఉన్న చోడవరం నియోజకవర్గాన్ని ఆర్థిక పురోభివృద్ధి కేంద్రంగా మార్చుతానన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 14 నెలల కాలంలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన విజయలక్ష్మి మృతికి, గుండెపోటుకు గురైన వడ్డాది కేజీబీవీ ప్రిన్సిపాల్‌పై కూటమి నేతలు వేధింపులను వైఎస్సార్‌సీపీ నాయకులు తన దృష్టికి తీసికొచ్చారన్నారు. ఏదైనా గ్రామంలో సర్పంచ్‌కు గాని, కార్యకర్తకు గాని అన్యాయం జరిగితే అన్ని గ్రామాల కార్యకర్తలు వారికి అండగా ఉండాలన్నారు. బుచ్చెయ్యపేటలో కొంతమంది నాయకుల గ్రూపు రాజకీయాల వల్ల ఓటమి చూశానని ఇకపై అన్ని గ్రామాల్లో కార్యకర్తలు సమష్టిగా పని చేసి అమర్‌నాథ్ విజయానికి కృషి చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్ధనరావు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, జిల్లా కార్యదర్శి జోగా కొండబాబు, నాయకులు మోటూరి చిన్నంనాయుడు, కోవెల ఈశ్వరరావు, సుంకరి గాంధీ, ఎల్లపు విజయ్‌కుమార్, పాతాళ సత్తిబాబు, గుద్దేటి శ్రీను, ముచ్చకర్ల అప్పారావు, సీరా అర్జునరావు, బి. వరలక్ష్మి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు అమర్‌నాథ్, ధర్మశ్రీని పూలమాలలతో సత్కరించారు.